నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,13 జనవరి 2025

గంజాయి సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

- గతంలో గంజాయి సేవించిన వ్యక్తులకు కౌన్సిలింగ్
- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్

పిఠాపురం, మేజర్ న్యూస్ : గంజాయి సేవించి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ హితవు పలికారు. పిఠాపురం రూరల్, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని గంజాయి సేవించే వ్యక్తులను, గతంలో గంజాయి కేసులలో వున్న ముద్దాయిలను వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగ్ చేశారు. భవిష్యత్‌లో గంజాయి జోలికి పోయి తమ బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకోవద్దని, గంజాయి తీసుకోవడం ద్వారా... ఆ మత్తు ముసుగులో మంచి చెడు ఆలోచన పరిజ్ఞానం ఉండదని, తన మన తేడా తెలియకుండా ప్రవర్తిస్తారని అన్ని రకాల నేరాలకు మత్తు పదార్థాలే మూల కారణమని, అటువంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "డ్రగ్స్ వద్దు బ్రో "అనే నినాదంతో వారితో ప్రమాణం చేయించి కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో... పిఠాపురం పట్టణ, రూరల్ ఎస్సైలు వి. మణికుమార్, ఎల్. గుణశేఖర్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండుగ సంతోషానికి దూరంగా ఉన్నారు

- కూటమి పార్టీల్లోని పెద్దలకే సంక్రాంతి సంబరాలు పరిమితం
- ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి
- టీటీడీ సమావేశాల్లో ప్రైవేటు వ్యక్తులా?
- వైయస్ఆర్ సీపీ హయాంలోనే రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి
- పారిశ్రామికవేత్తల పేర్లతో లోకేష్ పిచ్చి మాటలు
- మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు

ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో : ఈ ఏడాది ప్రజలకు కూటమి ప్రభుత్వం సంక్రాంతి పండుగ సంతోషాలను దూరం చేసిందని మాజీ మంత్రి, వైయస్ఆర్ సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మండిపడ్డారు. కాకినాడ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలు... మరోవైపు ప్రభుత్వ పథకాల అమలుకు మంగళం... దీనితో గ్రామాల్లో ప్రజలు తీవ్ర నిరాశా నిస్పృహల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పండుగకు సంక్రాంతి కానుక అయినా అందిస్తారని ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తే, వారికి మొండిచేయి చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది సరిగ్గా ఇదే సంక్రాంతి పండుగ సమయానికి వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం పథకాలకు సంబంధించిన డబ్బును అర్హులైన పేదల ఖాతాలకు జమ చేసిందని, సంతోషంతో పల్లెల్లో పండుగను ఆ కుటుంబాలు జరుపుకున్నాయన్నారు.గతంలో చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి కేవలం రూ.100 కోట్ల ఖజానాతో, కొత్త ప్రభుత్వానికి బాధ్యతలు అప్పగించింది. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం చంద్రబాబు హయాంలోని బకాయిలను ఎలా చెల్లిస్తుందో చూస్తామంటూ ఆనాడు విమర్శలు చేశారు. అయినా కూడా గత ప్రభుత్వ బకాయిలను తీర్చడంతో పాటు అన్ని సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేసినఘనత వైయస్ జగన్‌గారికే దక్కుతుందన్నారు. ప్రతి దానికీ డైవర్షన్ పాలిటిక్స్ కింద వైయస్ జగన్‌పైన విమర్శలు, ఆరోపణలు చేయడంతోనే పాలన సాగిస్తున్నారన్నారు.తిరుపతిలో తొక్కిసలాటకు నిజంగా క్షమాపణ చెప్పాల్సింది సీఎం చంద్రబాబు అని, అక్కడ పనిచేస్తున్న అధికారులంతా చంద్రబాబు సొంత టీం అని ఆరోపించారు.తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా స్వామివారి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ గతంలో తప్పుడు ప్రచారం చేశారు. వైయస్ జగన్ పై బురదచల్లేందుకు కూటమి ప్రభుత్వం చేసిన అసత్య ప్రచారంను చూసి మొత్తం దేశం అంతా కూడా ఛీ కొట్టారని, తిరుపతి ప్రతిష్టను దెబ్బతీసేలా మీరు చేసే దుర్మార్గాల వల్ల ఇటువంటి పరిణామాలే ఎదురవుతాయి అన్నారు. ఆలయాలకు వెడుతున్న భక్తుల ఫోన్ నెంబర్లను ఆలయ అధికారులు సేకరిస్తున్నారు. ఈ నెంబర్లను ఆర్టీజీఎస్ కు పంపి, వివరాలను సమోదు చేస్తున్నారు. టీటీడీ సమీక్షా సమావేశాల్లో ప్రైవేటు వ్యక్తులు కూర్చుంటున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను టీటీడీలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాంటప్పుడు దేశంలోనే పేరున్న ప్రముఖ ఐటీ కంపెనీలు ఉన్నాయి. శ్రీవారికి ఉచితంగా సేవలు అందించేందుకు అనేక సంస్థలు సిద్దంగా ఉన్నాయి. వాటిని ఎందుకు పిలవలేదు. గతంలో మీ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డట్టుగా ఆరోపణలు ఉన్నవారిని తీసుకువచ్చి టీటీడీ సమీక్షా సమావేశాల్లో కూర్చోబెట్టారు. ఏ నోటిఫికేషన్ ద్వారా వారిని నియమించారు, ఈ సమావేశాల్లోకి ఎలా అనుమతించారో చెప్పాలన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పెద్దలు దీనిపై స్పందించాలి.

జగన్ హయాంలో ప్రాజెక్ట్ కు పవన్ కళ్యాణ్ ప్రశంసలు

పవన్ కళ్యాణ్ కర్నూల్ జిల్లాలో గ్రీన్ కో రెన్యువబుల్ ఎనర్జీ అద్భుతమైన ప్రాజెక్ట్ అని కితాబు ఇచ్చారని, ఈ ప్రాజెక్ట్ గత సీఎం వైయస్ జగన్ చొరవతో వచ్చిందన్నారు. ఇది పూర్తయి మంచి గుర్తింపును పొందితే వైయస్ఆర్ సీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కుట్రతో ఈ ప్రాజెక్ట్ పై టీటీడీ నేతలు పలు ఆరోపణలు చేశారు. అటవీశాఖ భూములను ఆక్రమించారని, నిబంధనలను ఉల్లంఘించారంటూ ఈ ప్రాజెక్ట్ పై విమర్శలు చేశారు. ఇలాంటి సంకుచిత మనస్తత్వంతో మీరు వ్యవహరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు ఏ పారిశ్రామికవేత్తలు వస్తారు? అంటూ మండిపడ్డారు. నారా లోకేష్ మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలంటే వైయస్ జగన్ మళ్ళీ అధికారంలోకి రారు అని బాండ్ రాసివ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఏప్రభుత్వం అధికారంను చేపడుతుందనేది ప్రజలు నిర్ణయిస్తారా? లేక ప్రస్తుతం అధికారంలో ఉన్న వారు నిర్ణయిస్తారా? ఇలా ఎవరైనా అడుగుతారా? వేలకోట్లు పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలు ఈ కొంచెం లాజిక్ కూడా తెలుసుకోకుండా అమాయకంగా మాట్లాడతారా? ఒకవైపు మీ ప్రభుత్వంలోని డిప్యూటీ సీఎం గ్రీన్ కో వంటి గొప్ప ప్రాజెక్ట్ లు రావడం ఏపీకి గర్వకారణమని అంటారు... మరోవైపు జగన్ గారు సీఎంగా ఉంటే పారిశ్రామికవేత్తలు ఏపీకి రావడానికి భయపడుతున్నారని లోకేష్ అంటున్నారు. ఇందులో ఏది నిజం? జగన్ గారి హయాంలో పారిశ్రామికవేత్తలు రాకపోతే ఇన్ని పారిశ్రామిక క్లస్టర్స్ ఎలా ప్రారంభమయ్యాయి. రెండేళ్ళు కోవిడ్ సంక్షోభం తరువాత మిగిలిన మూడేళ్ళలోనే ఈ ప్రగతి సాధ్యపడింది అన్నారు. నారాలోకేష్ మాట్లాడుతూ జగన్‌ని కంసమామా అంటూ సంబోధించారు, వైయస్ జగన్ హయాంలో విద్యావ్యవస్థలో ఎన్ని సంస్కరణలు తీసుకువచ్చారు,నాడు-నేడు వంటి గొప్ప పథకాలను అమలు చేసి ప్రభుత్వపాఠశాలల రూపురేఖలను ఎంతగా మార్చివేశారు, ఏనాడు మీరు అధికారంలో ఉన్నప్పుడు చేయని అమ్మ ఒడి వంటి పథకాలను అమలు చేశారు, ప్రతి విద్యార్థికి మేనమామలా అండగా ఎలా నిలిచారో ప్రజలకు తెలుసు. విద్యాదీవెన, వసతిదీవెన, గోరుముద్ద పేరుతో మంచి మెనూతో కూడిన మధ్యాహ్న భోజనం, నాణ్యమైన యూనిఫారం, ఇంగ్లీష్ మీడియం,సీబీఎస్ఈ సిలబస్‌ను మీ హయాంలో తీసుకురావాలన్న ఆలోచన ఎప్పుడైనా మీకు వచ్చిందా? ఇన్ని చేసిన వైయస్ జగన్ కంసుడు అయితే, మీరు ఈ విద్యావ్యవస్థలోని ప్రగతిని చూడలేని ధృతరాష్ట్రులా? ప్రజల్లోకి వెళ్ళి అడగండి అంటూ ఘాటుగా స్పందించారు.

ఏరియా ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందికి రూ.65 వేలు

- సంక్రాంతి కానుక ఇచ్చిన మంత్రి సుభాష్

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మనసున్న మనిషిగా పలువురిచే కొనియాడబడుతుంటారు. అందుకు నిదర్శనంగా మరో సంఘటన జరిగింది. రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ వైపు వెళుతూ గేటు దగ్గర విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్‌నుచూసిన మంత్రి సుభాష్...చకచగా కారు దిగి అటు నేరుగా సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న వారి దగ్గరికి వెళ్లారు. ఎలా ఉన్నారు అంటూ వారితో కరచాలనం చేశారు.. అంతా బాగున్నారా అని ప్రేమగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.మా మంత్రి సుభాష్ గారు మాకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అని అంతులేని ఆనందం ఇతరులతో పంచుకునే లోపే మంత్రి సుభాష్ ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున మొత్తం 13 మంది సెక్యూరిటీ గార్డులకు రూ. 65 వేలు సంక్రాంతి కానుకగా అందించారు. మంత్రి సుభాష్ ఆత్మీయ పలకరింపుతో పులకరించి పోయిన సెక్యూరిటీ గార్డులు సంక్రాంతి కానుక కూడా ఇవ్వడంతో వారి ఆనందాలకు అవధులు లేవు.రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇటీవల ముచ్చుమిల్లి రోడ్డులోని జె.ఎం.బి.వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ఉంటున్న 65 మంది దివ్యాంగులను బస్సులో రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్ కి నేరుగా దగ్గరుండి తీసుకొచ్చి వారికి నూతన వస్త్రాలు అందించిన విషయం తెలిసిందే. ఇలా ప్రతిరోజు తనకు తోచిన విధంగా మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి మంత్రి సుభాష్ ఆర్థిక సహాయం అందిస్తూ తన సేవా కార్యక్రమాలు రోజురోజుకీ విస్తరిస్తున్నారు.ఒకనిర్దిష్టమైనప్రణాళికతో రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు ఏదో ఒక సహాయం చేయాలనే తపనతో చేపట్టే పనులు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు రామచంద్రపురం చరిత్రలో నిలిచిపోతాయి అనడంలో సందేహం లేదంటూ పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

389 మంది జూదరులను బైండోవర్ చేశాం..

- 2 కోళ్లు, రూ. 24,180/- నగదు సీజ్ చేశాం, 14 మందిని అరెస్టు చేశాం
- సాంప్రదాయ క్రీడలే ముద్దు - జూద క్రీడలు వద్దు
- పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్

పిఠాపురం, మేజర్ న్యూస్ : రానున్న సంక్రాంతి పండుగా దృష్ట్యా... పేకాట, కోడిపందాలు, గుండాట ఆడే వారు, నిర్వాహకులను కలిపి మొత్తం 389ని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, పేకాట, కోడిపందాల సమాచారంతో 2 కేసులు నమోదు చేసి మొత్తం 2 కోళ్లు, నగదు 24180 సీజ్ చేసి మొత్తం 14 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కోడి పందాల జరిగే ప్రదేశాలు గుర్తించి 35 మందికి స్థల యజమానులకు నోటీసులు అమలు చేయడం జరిగిందని, కోడిపందాలు నిర్వహణకు ఏర్పాటు చేసిన బరులను గుర్తించి చిత్రాడ, వైస్సార్ గార్డెన్, కందరాడ, ఎఫ్ కే పాలెం, నరసింగపురం, చెందుర్తి, తాటిపర్తి, దుర్గాడ, రమణక్కపేట, రావికంపాడు, నాగులపల్లి, ఇసుకపల్లి, కొండేవరం గ్రామాలలో బరుల ఏర్పాట్లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. సంక్రాంతి దృష్ట్యా ఊర్లకు వెళ్లేవారు పోలీసు స్టేషన్లో వారి ఇంటి నిఘా నిమిత్తం తెలియపర్చాలని, మరియు జూదాలకు ఎటువంటి అనుమతులు లేవని, సంప్రదాయ క్రీడలతోనే జరుపుకోవాలని ప్రతి గ్రామంలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. రోడ్ యాక్సిడెంట్స్ ఇతర నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, 15 డ్రంక్ అండ్ డ్రైవ్, 66 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు టూ వీలర్స్ రైడర్స్‌కి హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంక్రాంతి పండుగను సాంప్రదాయ క్రీడలతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నేడు శ్రీశ్రీ అమ్మవారి దేవస్థానంకు షెడ్డు అప్పగింత

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఉదయం 10.40 ని.లకు శ్రీ అమ్మవారి భక్తుల సౌకర్యార్థం అమ్మ వారి భక్తులు నిర్మించిన షెడ్డును శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థాన ంకు అప్పగించు కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ ఎంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజులు పాల్గొననున్నారని దేవస్థాన ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీ, అసిస్టెంట్ కమీషనర్ కె.విజయ లక్ష్మీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్థులు, ఆసాదులు, వేదపండితులు, పాల్గొననున్నారు.

స్వామి వివేకానంద అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకోవాలని జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ భారతదేశము యొక్క ఖ్యాతిని ప్రపంచ దేశాలకు సాటి చెప్పిన యువకులు స్వామి వివేకానంద చిన్న వయసులోనే అన్ని మత గ్రంథాలు చదివారని జీవితంలో ధనం కోల్పోతే కుండ కోల్పోయినట్టు కానీ వ్యక్తిత్వం కోల్పోతే సర్వం కోల్పోయినట్లే అని భవిష్యత్తులో ఏమి జరుగుతుందో అని లెక్కపెట్టేవాడు దేనిని సాధించలేరు. ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలి ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా యువజన ఉత్సవాలు జరుపుకుంటారు ఆయన 39 సంవత్సరాలు వయసులోనే మరణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను సూరపరెడ్డి నరేష్ కాయల మణికంఠ రేవు శ్రీనివాస్ సాయి పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం...

- ఇసుక లోడు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా...
- అతి వేగమే కారణం అంటున్న చూపరులు..
- అధికారులు స్పందించి ట్రాక్టర్ల అతివేగాన్ని అరికట్టాలి..

కొత్తపేట,మేజర్‌న్యూస్ : మండలంలోని మందపల్లి స్టీల్ ప్లాంట్ వద్ద ఇసుక ట్రాక్టర్ అదుపు తప్పి పొలాల్లోకి దూసుకువెళ్లింది. ప్రమాదం జరిగిన తర్వాత డ్రైవర్ ఆచూకీ లేకపోవడంతో అక్కడి స్థానికులు ట్రాక్టర్ కింద భాగంలో ఇరుక్కుపోయి ఉంటాడు అని కంగారు పడి వెతుకుతూ ఉండగా ఆట్రాక్టర్ డ్రైవర్ వేరేచోట ఉన్నాడని సమాచారం రావడంతో ఊపిరిపీల్చుకున్నారు.ఈ ప్రమాదానికి కారణం అతి వేగమే అంటూ చూపరులు చెప్తున్నారు.దీంతో పెను ప్రమాదమే తప్పింది.కోనసీమ ప్రధాన రహదారి సంక్రాంతి నేపథ్యం రద్దీగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.అయినప్పటికీ ట్రాక్టర్ డ్రైవ్లరు ఎవరు ఎలా వెళ్తే మాకేంటి...ఇసుక త్రిప్పులు ఈరోజు ఎక్కువ వేయాల్సిందే అన్నట్టుగా ఆలోచనతో ట్రాక్టర్లను అతి వేగంతో నడుపుతున్నారు. ఇటీవలే పలివేల వంతెన సమీపంలో జరిగిన ఘటన మరువక ముందే ఇంకో ప్రమాదం జరిగి ఉండేది అని స్థానికులు అంటున్నారు.ఇలాంటి సంఘటనలు జరుగుతున్న ఇసుక ట్రాక్టర్ల వేగానికి అధికారులు బ్రేకులు వేయలేకపోతున్నారు.ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు.ప్రమాదం జరగాక స్పందించే కంటే ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ట్రాక్టర్ల అతి వేగాన్ని అరికట్టాలని,డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇవ్వాలని పలువురు కోరుకుంటున్నారు.

భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా

జిల్లా ప్రజలకు, ఉద్యోగులకి, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు

- సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి
- గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- కోడి పందాలు, జూద , గుండాటలకు దూరంగా ఉండాలి
- జిల్లాలో జనవరి 13 భోగి పండుగ సంధర్భంగా పిజిఆర్ఎస్ నిర్వహించడం లేదు - జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో : దక్షిణ భారత దేశ ప్రాంతాలలో ప్రజలు, రైతులు జరుపుకునే అతి పెద్ద పండగ సంక్రాంతి పండుగ అని ,మీ మీ కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులతో సాంప్రదాయ బద్దంగా వేడుకల్లో పాల్గొని ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు. ప్రతి ఇంటి సిరులు కురిపించాలని, ఆరోగ్యం ఆనందాలు వేదజల్లాలని అభిలాష వ్యక్తం చేస్తూ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియ చేశారు. కోడి పందాలు నిర్వహణ పై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జంతు హింసా చేయరాదని,జూదం , గుండాట వంటి క్రీడల్లో పాల్గొనరాదని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. భోగి పండుగ రోజున ప్రభుత్వ సెలవు కారణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి జిల్లా, డివిజన్ , మండల స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం జనవరి 13వ తేదీ నిర్వహించడం లేదని ఆ ప్రకటనలో వెల్లడించారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో యువజనోత్సవ వేడుకలు

- యువతకు ఆదర్శం స్వామి వివేకానంద - డాక్టర్ అడ్డాల

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియ జేశారు. ఉక్కు కండరాలు, ఇనుప నరాలు, వజ్రసంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్తి అని ప్రభోదించిన గొప్ప యోగి స్వామి వివేకానందుడు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీకళాశాల(స్వయం ప్రతిపత్తి)లో స్వామి వివేకానంద వేడుకలు జరిగాయి. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఏకాగ్రతకు గొప్ప ఆలోచనా సరళికి వివేకానందుడి జీవితం ఒక మంచి సూచిక అని అన్నారు. ఇతని జన్మదినమైన జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానందుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని, ఆయన సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని, విద్యార్థులంతా వివేకానందుని సాహిత్యం తప్పక చదవాలని కనీసం ప్రతిరోజు ఒక సూక్తి చదివి ఆకలింపు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుని యొక్క సూక్తులు, నా భారతం అమర భారతం వంటి పుస్తకాలు చదవాలని, గొప్ప వ్యక్తిత్వం అలవరుచుకోవాలని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు "యువతకు స్వామి వివేకానంద సిద్ధాంతాల పునరుద్ధరణ" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీకళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన

మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

కాకినాడ,మేజర్‌న్యూస్ : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. స్వామి వివేకానంద జయం తి (జాతీయ యువజన దినోత్సవం)ని పురస్కరించుకుని రామకృష్ణ మిషన్, జిల్లా యువజన సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడ రాజా ట్యాంకు వివేకానంద పార్కులోని వివేకానందుని విగ్రహానికి శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఇతర అధికారులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసం ఉంటే ఎంతటి కార్యం అయినా సాధించవచ్చునని పిరికితనం మన విజయానికి దూరం చేస్తుందన్నారు.మనలోని ఆత్మవిశ్వాసమే విజయ తీరాలవైపు నడిపిస్తుందని తన ప్రభోవుధాత్మకమైన ప్రసంగాలతో యావత్ ప్రపంచానికి స్వామి వివేకానంద ఆత్మబంధువుగా నిలిచారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలుగా నిలిచి యువతలో చైతన్యాన్ని నింపుతాయన్నారు. చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని, బోధనలను నేటి యువతరం పుణికిపుచ్చుకుని నిర్దేశించుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యువతకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో నిర్మాణమై ఉన్నదని స్ఫూర్తివంతమైన సందేశాలు అందించిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా ప్రతిఏటా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో యువత ముందడుగు వేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ సీఈవో కెఎస్వీ.కాశీ విశ్వేశ్వరావు, రామకృష్ణ సేవా సమితి ప్రెసిడెంట్ వి.ఎల్.గాంధీ, వైస్ ప్రెసిడెంట్ వి.రామకృష్ణ,సెక్రటరీ కె.శర్మ, కె.రామకృష్ణ, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు

సామర్లకోట,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సామర్లకోట మండలంలో కోడి పందాలకు నిర్వహణకు సిద్ధం చేస్తున్న బరులను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో బరులను ధ్వంసం చేసి, బరులు వేసే వారిని, పాత నేరస్తులను బైండోవర్ చేస్తున్నట్లు సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ పేర్కొన్నారు. సామర్లకోట తాహాసిల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆదివారం సామర్లకోట పోలీ స్ స్టేషన్ పరిధి మండలంలోని పలు కోడిపందాల బరుల నిర్వాహ కులకు నోటీసులు జారీ చేసి టెంట్లు తదితర సామాగ్రిని తీసివేసినట్లు తెలిపారు. సుమారు 80 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసామన్నారు. కోడిపందాలు గుండాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

పెద్దాపురం డివిజన్‌లో కోడిపందాలు, జూద క్రీడలు నిషేధం - ఆర్డీఓ కె.శ్రీరమణి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం డివిజన్ పరిధిలోని 11 మండలాలలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు కోడిపందాలు, జూద క్రీడలు నిర్వహించకుండా నిషేదాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి ఆదివారం ఒక ప్రకటనలో భాగంగా డివిజన్‌లోని తహశీల్దార్లకు సూచనలు జారీ చేశారు. డివిజన్‌లో గల రెవెన్యూ, పోలీస్ శాఖాధికారులు గ్రామాలలో పర్యటించి కోడిపందాలు, జూద క్రీడలు నిర్వహించకుండా తనిఖీలు చేయాలన్నారు. అలాగే సాంప్రదాయ బద్దంగా సంక్రాంతి జరుపుకునే విధంగా ప్రజలను ప్రొత్సహించాలన్నారు. డ్వాక్రా మహిళలు, జంతు హింస నివారణ సంఘ సభ్యులు, మహిళా పోలీసులు, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకుని కోడిపందాలు కట్టడి చేయాలని డివిజన్‌లోని అందరూ తహశీల్దార్లకు ఆర్డీఓ శ్రీరమణి సూచించారు.

భోగిమంట భాగ్యమై.. వెచ్చనైన రాగంతో.. మకరరాశి

తొంగిచూసి ఆయుష్షు పోయువేళ,పల్లె వీధులలో వేయు రంగవల్లులు భూమికి అద్దిన అందంలా కనువిందు చేయు సమయాన,పాడి పంటల సిరులు ఇంట చేరిన వేళ రైతు తానుపడిన కష్టాన్ని మరచి భోగిమంటల్లో వెచ్చదనాన్ని ఆస్వాదించు ఈనాడే..భోగిమంటలు, సంక్రాంతులు, కనుమ పూజలతో ఆనందాన్ని తెచ్చే తెలుగువారి ఇంట మూడు రోజుల పండుగ చిరునవ్వులతో వచ్చేసింది..)

పిఠాపురం,మేజర్‌న్యూస్: భోగి పండుగ చేద్దాము, రేగిపళ్ళను పోద్దాము. రేగిపళ్ళే భోగి పళ్ళై భోగ భాగ్యములను ఇచ్చే పళ్ళు. బధరీవృక్షము చెంత వెలసిన నారాయణుడే... బధరీనాధుడై భక్తులు కోరిన కోర్కెలు తీర్చగా... బధరీ ఫలములు బోసి నవ్వుల పసిపిల్లల తలపై పోసి, బదరీ నాధుని దీవెనలతో భోగ భాగ్యములనొందెదరు అన్నది ప్రతీతి. భోగి అనగా భోగము అని, భోగము అనే పదానికి అనుభవించునది అని అర్థము. వేటిని అనుభవించడం వలన అనందం పొందుతామో దానిని భోగమని, నిజమైన ఆనందాన్ని అనుభవించడమే అసలైన భోగం అని అంటారు. అలాంటి భోగములు అనుభవించవలసిన ఈ రోజునే భోగి అంటారు. యోగం వలనే భోగం లభిస్తుంది. అందుకే యోగులు భోగులు కాగలరన్నది నానుడి. దివ్య భోగం రోజునే తల్లి గోదాదేవి అండాళ్ళమ్మ రంగనాధుని అనుగ్రహం ద్వారా పరమాత్మ ప్రాప్తి పొందారని, ఆ ఆనందకైవల్యమనే భోగాన్ని అమ్మ పొందిన కారణంగా... అంతటి మోక్షం లభించిదని భక్తి సాంప్రదాయంగా చెబుతారు. ఈ భోగి రోజు చిన్నపిల్లలపై రేగుపళ్ళు పోసి ఆశీర్వదిస్తారు. వీటిని భోగిపళ్ళని అంటారు. భోగిపళ్ళ ఆశీర్వాదాన్ని సాక్షాత్తు శ్రీమన్నారాయుణుడి ఆశీస్సులుగా బావిస్తారు. సూర్యుడు దక్షిణాన్ని విడిచి భానుడై ఉత్తరాన్ని నిలిచి మకరరాశిలో అడుగుపెడుతూ తన దిశను మార్చుకున్న రోజు, విపరీతంగా పెరుగుతున్న చలిని తట్టుకోవడానికి భగ భగ మండే మంటలు వేసుకునే సంధర్భంలో భోగి అనే పేరు వచ్చిందని చరిత్ర చెబుతుంది. తెల్లవారుజామునుండే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి మూడు రోజుల పండుగకు స్వాగతం పలుకుతూ పిల్లలు, పెద్దలు చిరునవ్వులతో స్వాగతం పలుకుతూ ఆనందిస్తారు.

ఆ వెచ్చదనంలో మంచుతో కప్పినచెట్లు, రంగవల్లులతో అలంకరించిన మెట్లు, కన్నతల్లి పిలిచే పిలుపుతో గుండె ఎగిరిపడి నట్లుగా అత్తవారింట ఉన్న ఆడపిల్లలు తన భర్త పిల్లలతో కలిసి పుట్టిని ంట రెక్కలుకట్టుకుని వాలగా, పుట్టిన ఊరు, కన్నతల్లిదండ్రులను, తోబుట్టువులను చూసి కళ్ళు రెండు కృష్ణా, గోదావరి నదులైన వేళ, ఈ ఆనంద సమయాన పిల్లా పాపలతో,బంధుమిత్రులతో,పిండి వంటలతో, ప్రతి ఇంట సిరులతో శోభిల్లి...ఈ భోగి పర్వదినం భోగ భాగ్యములను ఇవ్వాలని, సంక్రాంతి సంబరం సంవత్సరమంతా ప్రతి కుటుంబంలో సిరులను, చిరు నవ్వులను నింపాలని కోరుకుంటుంది మా...

"సూర్య" డైలీ (తెలుగు జాతీయ దినపత్రిక) ఫ్యామిలీ..

ఆదిత్య మహిళ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సందడి

కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్ ఆదిత్య మహిళ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పి.జి.కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం వస్తుందని, ముఖ్యంగా రైతులు సంతోషంగా జరుపుకునే పండుగ అని, మన సాంప్రదాయాలన్నింటిని వెలుగులోకి తెస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ మాట్లాడుతూ మొదటి భోగిమంటలతో మొదలై నాలుగవ రోజు ముక్కనుమతో ముగుస్తుందని, ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ళవరకూ అందరూ సంతోషంగా జరుపుకోవచ్చని. అందువలన మా కళాశాలలో కూడా సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించామని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ కళాశాలలో ప్రతీ సంవత్సరం విద్యార్థీను లందరికి రంగవల్లుల పోటీలు, సాంస్కృతికపరమైన పోటీలు నిర్వహించి మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రంగవల్లులు, సంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం, జానపద నృత్యప్రదర్శనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్.ఎస్.ఎస్. కార్యనిర్వహణాధికారులు పి.సురేఖ, యమ్.శ్రీనివాస్ రావు, నవ్య, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.

వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన చెక్ లను బాధితు కుటుంబాలకు అందజేసిన కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 4 లక్షల రూపాయలు చెక్ లను బాధిత కుటుంబాలకు వనమాడి కొండబాబు స్వగృహం నందు వనమాడి కొండబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, చోడిపిల్లి సతీష్, మూగు రాజు, అద్దేపల్లి గంగరాజు, దంగేటి సతీష్, చింతపల్లి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో యువజనోత్సవ వేడుకలు

- యువతకు ఆదర్శం స్వామి వివేకానంద - డాక్టర్ అడ్డాల

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. ఉక్కు కండరాలు, ఇనుప నరాలు, వజ్రసంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్థి అని ప్రభోదించిన గొప్ప యోగి స్వామి వివేకానందుడు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీకళాశాల (స్వయం ప్రతిపత్తి)లో స్వామి వివేకానంద వేడుకలు జరిగాయి. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఏకాగ్రతకు గొప్ప ఆలోచనా సరళికి వివేకానందుడి జీవితం ఒక మంచి సూచిక అని అన్నారు. ఇతని జన్మదినమైన జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానందుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని, ఆయన సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని, విద్యార్థులంతా వివేకానందుని సాహిత్యం తప్పక చదవాలని కనీసం ప్రతిరోజు ఒక సూక్తి చదివి ఆకలింపు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుని యొక్క సూక్తులు, నా భారతం అమర భారతం వంటి పుస్తకాలు చదవాలని, గొప్ప వ్యక్తిత్వం అలవరుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు "యువతకు స్వామి వివేకానంద సిద్ధాంతాల పునరుద్ధరణ" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, ఐ.గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కడియం నర్సరీలలో సంక్రాంతి సందడి

- తరలి వస్తున్న సందర్శకులు

కడియం,మేజర్ న్యూస్ : ప్రతి వేడుకలకు విన్నూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపే తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ రైతులు సంక్రాంతి సందర్భంగా వేలాది మొక్కలు, పువ్వులతో ముస్తాబులు చేసారు. ప్రముఖ నర్సరీ కడియపులంక పల్ల వెంకన్న నర్సరీలో సంక్రాంతి సందర్భంగా విరి వనాల కూర్పు నర్సరీ అధినేత పల్ల సత్తిబాబు, యువ రైతులు వెంకటేష్, వినయ్ ల ఆధ్వర్యంలో అద్భుతంగా తీర్చిదిద్దారు. హ్యాపీ పొంగల్ అనే అక్షరాలు మధ్యలో గొబ్బెమ్మల ఆకృతులను సుందరంగా అలంకరించారు. ఈ ఆకృతికి వివిధ రకాల ఆర్నమెంటల్, ఇండోర్ అవుట్ డోర్ మొక్కలు వాడామని సత్తిబాబు తెలిపారు. ప్రతి సందర్భంలోనూ విరి వనాల తో వివిధ రకాల కూర్పులను ఏర్పాటు చేసి ప్రకృతి ప్రేమికులకు, రైతులకు మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయడం అనవాయితీగా వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ ఆకృతిని తిలకించేందుకు సందర్శకులు కుటుంబ సమేతంగా నర్సరీలకు క్యూ కడుతున్నారు.

ఏజెన్సీలో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య సేవలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : గిరిజన ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడులోని రామకృష్ణ మిషన్ వైద్యశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ శిబిరంలో డాక్టర్ దాసరి ఉమమహేష్, డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని సుమారు 150మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియ చేసారు. వైద్య శిబిరంలో అవసరమైనవారికి 42మందికి రక్తపరీక్షలు, 6గురికి థైరాయిడ్ పరీక్షలు, 10మందికి ఫిజియథెరపీ లు, ముగ్గురికీ ఇ.సి.జి లు, ఇద్దరికి ఎక్స్ రే లు చేసినట్లు స్వామీజి తెలిపారు. కాగా పరమహంస యోగానంద నేత్రలయం వేమగిరి వారిచే ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 32మందికి కంటి పరీక్షలు చేసి 8మందికి కళ్లజోళ్లు అందించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, నక్కా చంటి బాబు, వాలంటీర్స్ దాసరి పెద్ద అప్పారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా సంక్రాంతి సర్ ఆర్డర్ కాటన్ ట్రోఫీ పోటీలు

- డ్రాగన్ గోదావరి ట్రోపీ విజేతలకు బహుమతులు ప్రదానం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :పచ్చనితివాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమలో సంక్రాంతి సంబరాలు రెండురోజులు ముందుగానే ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక సాంప్రదాయాలను నేటి యువతరానికి ఆకర్షితులయ్యేలా ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహిస్తుంది.అందులో భాగంగా ఆత్రేయపురంలో రెండవ రోజు సర్దార్ అర్థర్ కాటన్ డ్రాగన్ పడవల పోటీలు రెండోరోజు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. ఈనెల11నుండి 13 వరకు జరిగే పోటీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారు. మొదటిరోజు స్విమ్మింగ్, బోటింగ్, రంగవల్లులు, కైట్ పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రెండవ రోజు నిర్వహించిన పడవల పోటీలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించగా ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల భీమరాజు, రాజోలు ఎమ్మెల్యే వరప్రసాద్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ తదితరులు పోటీలను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. డ్రాగన్ బోట్ పోటీలలో భాగంగా సెమీ ఫైనల్స్ కు టీమ్‌లు ఎంపిక చేశారు.

జంగారెడ్డిగూడెం జైంట్, పల్నాడు తండర్స్, ఎన్టీఆర్ ఈగెల్స్, కోటిపల్లి చీతాస్, పల్నాడు ఫాంతెర్స్, కృష్ణా లయన్స్ లను ఎంపిక చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, రామ్ బద్దిరాజు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, వెంకట్ రెడ్డి, దండు శివ, తహశీల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపీడీఓ వెంకట్ రామన్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కోడి పందాలకు సిద్ధం చేసిన బరులను ధ్వంసం చేసిన రావులపాలెం పోలీసులు

- పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటున్న సీఐ శేఖర్ బాబు

రావులపాలెం,మేజర్‌న్యూస్ : నేటి నుంచి ప్రారంభం కానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరిగే పందాలకు ఏర్పాటు చేసిన కోడి పందాల బరులను రావులపాలెం పోలీస్, రెవెన్యూ అధికారులు ధ్వంసం చేసారు.ఆదివారం సాయంత్రం రావులపాలెం సీఐ శేఖర్ బాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి మండలంలో వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పందెం బరులను ధ్వసం చేసారు. స్టేడియంల ఏర్పాటు చేసినబారికేడ్లను,షామియానాలను తొలగిం చారు.ఈ సందర్భముగా పందెం రాయుళ్లను, నిర్వాహకులను హెచ్చరించారు. అవసరమైతే బరులు వేసేవారిని, పాత నేరస్తులను బైండోవర్ చేస్తామని తెలిపారు. గతంలో కోడి పందాలు నిర్వహిం చినవారికి పోలీస్, రెవిన్యూ అధికారులు నోటీసులు అందచేస్తు న్నట్లు తెలుస్తుంది. కోడి కత్తుల తయారీ, విక్రేతలను, కోడి కత్తులు కట్టేవారిని సైతం బైండోవర్ చేస్తామని సీఐ శేఖరబాబు తెలిపారు. తూచ తప్పకుండా హై కోర్టు ఉత్తర్వులను అమలు చేస్తామని అన్నారు. మండల పరిధిలో సిఆర్‌సి రోడ్, జానకమ్మ రావిచెట్టు వద్ద, ఈతకోట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పందెం బరులు తొలగించారు. వీరు వెంట ఎస్సై చంటి బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.సూర్యకాంతం, విఆర్ఓలు సత్యప్రసాద్, వలి ఉన్నారు.

అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన మంత్రి సుభాష్

- విజయవంతంగా ఉత్సవ్ రన్

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : సంక్రాంతి ఉత్సవ్-2కె 25 సంబరాలు పురస్కరించుకొని రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉత్సవ రన్ ను కార్మిక శాఖ మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఉత్సవ్ రన్ ఆర్డిఓ కార్యాలయం నుంచి విఎస్ఎం కళాశాల మైదానానికి చేరుకుంది. ఉత్సవ్ రన్ లోమంత్రి సుభాష్ తోపాటు మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు, జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ సంక్రాంతి అని, సంక్రాంతి యొక్క విశిష్టతను నేటి తరానికి చాటి చెప్పే విధంగా కనీ విని ఎరుగని రీతిలో విఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాట్లు చేసామన్నారు. మన పల్లె అందాలు, సాంప్రదాయ సంస్కృతులు, నేటి ఆధునిక తరానికి అందించాలనే తపనతో రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు సంక్రాంతి పండుగను వినూత్నంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విఎస్ఎం కళాశాల ప్రాంగణంలో హాట్ బెలూన్ ఎగరవేసి సంక్రాంతి ఉత్సవాలు ప్రారంభించారు. తదనంతరం జరిగిన మెగా ముగ్గుల పోటీని ఆసక్తిగా పరిశీలించారు.ఈ ముగ్గుల పోటీల్లో సుమారు 200 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. మెగా ముగ్గుల పోటీల్లో విజేతలైన ముగ్గురికి వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, ఎల్ఈడి టీవీ బహుమతులుగా అందిస్తారు.

ఆకట్టుకున్న సుభాష్ నగర్..గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించేలా విఎస్ఎం కళాశాల ప్రాంగణాన్ని సుభాష్ నగర్‌గా తీర్చిదిద్దారు. అలనాటి పూరి గుడిసెలు, తాటాకులతో ఇల్లు, పెంకుటిల్లు, ధాన్యం రాశులు, గడ్డి మేటలు, గోలి సోడాలు,కిరాణా దుకాణాల వంటి సముదాయంతో నిర్మించిన స్టాళ్లు ఆకట్టుకుంటున్నాయి. అంతేకాకుండా సంక్రాంతి పండుగ ప్రత్యేకమైన హరిదాసు, నారదుడు, చిలక జోస్యం, కోయదొర, సోది చెబుతా అంటూ సోదమ్మ.. బుడబుక్కల వేషం వేషధారణలతో సంక్రాంతి శోభను తెచ్చిపెట్టారు. చిన్నపిల్లల కోసం జెయింట్ వీల్, బౌన్సర్, జంపింగ్, గుర్రాల రాట్నం, ఏర్పాటు చేశారు. బోసి బోసి నవ్వులు చిందిస్తూ చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా నిర్మించిన మంగళ నాగేశ్వరస్వామి ఆలయం, వెంకటేశ్వర స్వామివారి విగ్రహం ప్రజలను విశేషంగా ఆకట్టు కుంటున్నాయి.

గోదాదేవి కళ్యాణానికి ఏర్పాటు పూర్తి

- డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు



ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం భోగిపర్వదినం సందర్భంగా నిర్వహించనున్న గోదాదేవి రంగనాథుల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు చెప్పారు. ఆలయం దక్షిణ వైపునున్న శ్రీనివాస ప్రాంగణంలో సుమారు పదివేల మంది తిలకించే విధంగా ప్రాంగణాన్ని తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఉదయం సంక్రాంతి సంబరాలు అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా తీసుకువెళ్లి కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

వెంకన్న సన్నిధిలో హైకోర్టు జడ్జి మహేశ్వరరావు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని ఆదివారం హైకోర్టు జడ్జి మహేశ్వరరావు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో చదవటం మాకిష్టం - సండే స్టోరీ టైం కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, కాకినాడ వివేకానంద పార్క్‌లోని గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఆదివారం నాడు చదవటం మాకిష్టం - సండే స్టోరీ టైం కార్యక్రమం 140వ వారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కథలను చదివించడం, కథలు చెప్పడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులతో రాయలసీమ జానపద హాస్య కథలు, జాతక కథలు అనే పుస్తకములను చదివించడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరావు విద్యార్థులు పాఠశాల పుస్తకాలతో బాటు గ్రంథాలయంలో గల పుస్తకాలను చదవటం ద్వారా విజ్ఞాన వంతులు కావచ్చునని విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది.

టిడిపి పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఆదివారం సామర్లకోట మండలం వేట్లపాలెంలోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాలు చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ మరియు పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, హుస్సేన్ పురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లా బుజ్జిలు రామకృష్ణను దుశ్శలవుతో శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ టీడీపీ నాయకులు వేట్లపాలెం టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రావులపాలెంలో కొబ్బరి బోర్డు సమావేశం

- హాజయైన జాతీయ స్థాయి నేతలు అధికారులు
- మధ్యాహన సభ అర్ధాంతరంగా రద్దు
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు
- భారీగా హాజరయిన రైతులు

రావులపాలెం,మేజర్‌న్యూస్ : కొబ్బరి రైతాంగం అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించి కొబ్బరి అభి వృద్ధి బోర్డు హైబ్రిడ్ వంగడాలు సస్యరక్షణ అధిక దిగుబడులు సాంకేతిక టెక్నాలజీ ఆచరణ అంశాలకు పెద్దపీట వేస్తోందని కొబ్బరి అభివృద్ధి బోర్డు చైర్మన్ శుభా నాగరాజన్ తెలిపారు. ఆదివారం స్థానిక సిఆర్‌సి కన్వెన్షన్ హాల్ నందు 45వ కొబ్బరి బోర్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు పథకాలు అమలే లక్ష్యంగా 1981 జనవరి 12న కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటయిందన్నారు. కొబ్బరి రైతుల అభ్యుదయానికి సౌభాగ్యానికి బోర్డు పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటుగా తోటల్లో వ్యాపించే తెగుళ్లు చీడపీడల నిర్మూలన అనువైన సమగ్ర సాంకేతిక పద్ధతులు, కొబ్బరి ప్రాసెసింగ్, వివిధ రకాల ఉత్పత్తులు సాగించడం, విస్తరించడం, మార్కెట్ పరిశోధనలు ప్రోత్సాహకరించడం వంటి అంశాలలో బోర్డు అన్ని విధాల సహకరిస్తుందన్నారు. మేలిరకం కొబ్బరి మొక్కలను తక్కువ ఎత్తులోనే అధిక దిగుబడి వచ్చే రకాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని అదేవిధంగా తోటల పునరుద్ధరణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఉత్పాదకత పెరుగుదల ఎగుమతుల ప్రోత్సాహం తోటలకు దింపుడు కార్మికులకు భీమా పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.

బోర్డు సీఈవో, ఉద్యాన శాఖ కమిషనర్ డాక్టర్ ప్రభాత్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగా కొబ్బరి విలువ ఆధారిత పరిశ్ర మల ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. రైతు వద్ద సంఘాల ద్వారా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేసుకుంటే కొబ్బరి ఆధారిత వస్తువులకు మార్కెటింగ్ సౌలభ్యం బోర్డు ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి కే.గోపాల్ మాట్లాడుతూ బోర్డు యొక్క బాధ్యతలు విధులు గూర్చి రైతులకు విశదీకరించారు. స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు మాట్లాడుతూ కొబ్బరి బోర్డు చల్లని చూపు ఈ ప్రాంత రైతాంగంపై మెండుగా ఉండాలని ఆశించారు. కోనసీమ ప్రాంతానికి బోర్డు సభ్య లు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో సుమారు లక్షల 25 వేలు ఎకరాలలో కొబ్బరి సాగు ఉందని, ఈ ప్రాంత రైతాంగ మను గడలో కొబ్బరి కీలక భూమిక పోషిస్తుందన్నారు. హైబ్రిడ్ వంగడాలు సమగ్ర పోషకాలు సబ్సిడీలపై అందించాలన్నారు. వేసవిలో నీటి యజమాన్య పద్ధతులను ఆచరించేందుకు డ్రిప్ ఇరిగేషన్ మరియు నీరు సరఫరా చేసే మోటార్లుకు సౌర విద్యుత్ ప్లాంట్లను నిర్మించేందుకు బోర్డు సహాయం అందించాలన్నారు. ఈసందర్భంగా రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ కొబ్బరి పంట విస్తీర్ణం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. రాజోలు నియోజకవర్గంలో ఏటా ఇరవై కోట్ల కొబ్బరికాయలు దిగుబడితో 200 కోట్లు టర్నోవర్ జరుగుతుందని, అయినా రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదని, కాయకు ఆరు, ఏడు రూపాయలు ఇస్తున్నారని, రేటు ఎవరో నిర్ణయిం చడమేంటని, బోర్డు ఏం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ధరల స్థిరీకరణకు విలువ ఆధారిత వస్తువుల తయారీకి స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటుకు కావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే రెండు రాష్ట్రాలకు ఒకటే కోకోనట్ బోర్డు ఉందని, దానిని విడదీసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వేరే బోర్డు వేసి దానికి రాజోలులో నూతన కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. చివరి నియోజకవర్గం కావడంతో డ్రైనేజీల వల్ల కాలుష్యం పెరిగిపోయి కొబ్బరి చెట్లు చనిపోతున్నాయని దీనిపై కూడా బోర్డు తగిన విధంగా స్పందించి నష్టాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్పుడు కొబ్బరి ఆదాయ వనరుగా ఉండేదని ఇప్పుడు గిట్టుబాటు ధరలు కూడా సన్నగిల్లాయని, పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణలో పెట్టి రైతులకు అండగా నిలవాలని సూచించారు. కష్టకాలంలో ప్రతి రైతులు ఆదుకునే దిశగా బోర్డు పనిచేయాలని ఆకాంక్షించారు. కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలు అన్నింటిని కోనసీమ ప్రాంతానికి తీసుకుని వచ్చి అభ్యుదయ పదంలో జిల్లాను ముందుకు నడిపించాలన్నారు. మరో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ కోనసీమ కొబ్బరి రైతులకు గిట్టుబాటుధరలు కల్పించడంలో బోర్డు విఫలమయ్యిం న్నారు. పంటలు రకరకాల తెగుళ్ళబారిన పడుతున్నాయన్నారు. ఓయెన్‌జిసి, రిలయన్స్, కెయిన్ ఎనర్జీ వంటి ఆయిల్ సంస్థలు భూమి లోపల దోచేస్తున్నాయని వాటి గూర్చి పంట దిగుబడి తగ్గిపోతుందని మీరు ఆ సంస్థల నుండి ఫండ్స్ తెచ్చి రైతులకు ఇచ్చి ప్రోత్సహిస్తే రైతులతో పాటు ప్రభుత్వానికి వీరే ఆదాయం తీసుకొస్తారన్నారు.

మాజీ బోర్డు అధికారి మినీ మాడ్యూ మాట్లాడుతూ స్థానికంగా కొబ్బరి ముడిసరుకు నాణ్యమైనది లభిస్తు న్నప్పటికీ మధ్య దళారీలు ఆయా ముడి పదార్థాలనే కొనుగోలు చేసి విలువ ఆధారితంగా మార్చుకుని లాభాలను గడుస్తున్నారని అవే చిన్న చిన్న పరిశ్రమలు స్థాని కంగా ఏర్పాటు చేసు కున్నట్లయితే ఆ యొక్క లాభాలను కూడా స్థానిక రైతాంగానికి రైతు ఉత్ప త్తిదారుల సంఘాలకు లభిస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు వచ్చి బోర్డు సహకారంతో అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం అదనపు సంచాలకులు సి.బి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది బోర్డు ఆంధ్రప్రదేశ్ కు ఎక్కువ నిధులు కేటాయించిందని,ఆదిశగా పనులు కూడా జరుగుతున్నా యన్నారు. కొబ్బరి సాగు పునరుద్ధరణ అదనంగా రాష్ట్రంలో 1000 ఎకరాలు విస్తరణకు చర్యలు కొనసాగు తున్నాయన్నారు. మిషన్ ఇంటిగ్రేటెడ్ ఆర్టికల్చర్ డెవలప్మెంట్ మరియు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా కూడా ఉద్యాన సాగు అభివృద్ధి జరుగుతోందన్నారు. పలువురు నాయకులు, రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తుండటంతో సాయంత్రం వరకు సాగాల్సిన సభను అధికార యంత్రాంగం నిర్వాహకులు సభను అర్ధాంతరంగా ముగించివేయడమే గాక మధ్యాహ్న సభను రద్దు చేసింది. లక్షలాది రూపాయిలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ మీటింగ్ ఎందుకు పెట్టినట్లో అంటూ రైతులు వెనుతిరిగి వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యనందరావు దేవవరప్రసాద్‌లు రైతులు ఏర్పాటు చేసిన కొబ్బరి ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించారు.

కోడిపందాలకు, జూదాలకు దూరంగా ఉండాలి

- సాంప్రదాయ క్రీడలు ముద్దు - జూద క్రీడలు వద్దు
- పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్

పిఠాపురం, మేజర్ న్యూస్ : కోడిపందాలకు జూదాలకు యువత మరియు పిఠాపురం ప్రజలు దూరంగా ఉండాలని పిఠాపురం పట్టణ ఎస్సై వి. మణికుమార్ కోరారు. పిఠాపురం పట్టణ పరిధిలో ఆటో మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. అందరూ... సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించి ఈ సంక్రాంతిని వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తలకు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. దూరప్రాంతాలకు ప్రయాణించి వారు విలువైన వస్తువుల్ని గాని ఆభరణాలు గాని నగదును గాని ప్రయాణ సమయంలో వెంట తీసుకు వెళ్లవద్దన్నారు. సంక్రాంతి సందర్భంగా ఇల్లు వదిలి దూర ప్రాంతాలకు వెళ్ళు వారు... స్థానిక పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చి ఎడల ఎల్ హెచ్ ఎం ఎస్ లాక్ ద్వారా భద్రతను పోలీసు వారు ఏర్పాటు చేస్తామని తెలియజేయడ మైనదన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

: పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

- కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతాయని తెలిపిన మంత్రి దుర్గేష్
- తెలుగుదనాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్న మంత్రి దుర్గేష్

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో అద్భుతమైన ప్రారంభాలకు నాంది పలకాలని, ప్రతీ కుటుంబంలో ఆనందం, ప్రేమ వెల్లివిరియాలని కోరుకుంటూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిం దుగా కనుమని జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.. కష్టాలను దహించే భోగి మంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లులు, చిన్నారుల చిరునవ్వులు,పిండి వంటల గుమగుమలు, బంధు మిత్రుల సందళు , బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. మకర సంక్రాంతి ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతీ ఇంటిని ఆనందంతో నింపాలని, ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో ఈ పండుగ సుఖసంతోషాలను నింపాలని, ప్రజలు సిరి సంపదలతో తులతూగాలన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు.. తెలుగు దనాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను లోకమంతా చాటేలా, సంక్రాంతి వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి

చింతూరు, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విచ్చేసి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని విదేశాలకు చాటి చెప్పిన స్వామి వివేకానందున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వివేకనందుని విలక్షణమైన జీవనశైలి, విశిష్టమైన ఆయన సేవలు నేటి యువత కు మార్గదర్శకం అన్నారు. 'లైట్నింగ్ ఆరేటర్' గా పిలవబడే స్వామి వివేకానందుడు 1893 సెప్టెంబర్ 11 న అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ఆయన చేసిన ప్రసంగం ఈరోజుకూ ప్రపంచ దేశాలంతటా ప్రతిధ్వని స్తోందన్నారు.

1897లో స్వదేశానికి తిరిగి రాగానే రామకృష్ణ మిషన్ ను స్థాపించారన్నారు. నరుడే నారాయణుడని, మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్పిన మహోన్నత మూర్తి మన వివేకానందుడన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.శేఖర్ మాట్లాడుతూ యువతను మేల్కొల్పి, వారిని కార్యోన్ముఖుల్ని చెయ్యడానికి ఆయన ఎంతగానో ప్రయత్నించారన్నారు. "నా ఆశలన్నీ నవతరం పైనే మనకిప్పుడు కావాల్సింది ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,మీ కాళ్ళపై మీరు నిలబడండి". అంటూ యువతను జాగ్రతం చేసారన్నారు. అర్థ శాస్త్ర విభాగాధిపతి జి. వెంకట్రావు మాట్లాడుతూ 'లేవండి ,మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునేవరకు విశ్రమించకండి' అని నినదించారన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద చికాగో నగరంలో ప్రసంగ సారాంశం విన్న అనాటి అమెరికా సంయుక్త రాష్ట్రాల వార్తా పత్రికలు స్వామి వివేకానంద "దైవిక హక్కుతో వచ్చిన వక్త., నిస్సందేహంగా పార్లమెంటులో ఉండవలసిన వ్యక్తి" అని శ్లాఘించాయని తెలిపారు.

యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫిసర్ జి.సాయికుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద అధ్యాత్మికతలో తండ్రి కుమారుల మధ్య సఖ్యత, ప్రేమ ఏలా ఉంటుందో అనే విషయాన్ని చక్కని ఉదాహరణ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. ఆంగ్లబాషా విభాగాధిపతి ఆర్.సిహేచ్.నాగేశ్వరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం యువతకు, విజ్ఞాన పరమైన ఆధ్యాత్మిక చింతన కావాలని తెలిపారు.

ఈకార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, కె.శకుంతల, జి.హరతి, కె.శైలజ, యస్.అప్పనమ్మ, యన్.రమేష్ తదితర అధ్యాపక,అ ధ్యాపకెతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా తూర్పుకాపు సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : శనివారం సాయంత్రం స్థానిక లైన్స్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్ 6 వార్షికోత్సవ ఆవిష్కరణ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించిన వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ సంఘం తూర్పు కాపు జాతి కోల్పోయిన రిజర్వేషన్ తో పాటు అనేక రిజర్వేషన్ల సాధన కోసం ఆవిర్భావం నుండి ఎన్నో ఉద్యమాలు చేయడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీల నేతలకు కేంద్ర ప్రభుత్వ మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తూర్పుకాపులు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి పరిష్కారానికి కచ్చితంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా గత 6సంవత్సరాలుగా నిర్విరామంగా నిరాటంకంగా ఈ క్యాలెండర్ ను ముద్రింపజేసి దాని ఆవిష్కరణ ఒక పెద్దపండుగలా జరుపుతున్నటువంటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ అధ్యక్షులు బద్దుకొండ వెంకటరమణను అభినందించారు. జాతి ని చైతన్య పరచడానికి రమణ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర చైర్మన్ గిరడా అప్పలస్వామినాయుడు, ఉద్యోగవిభాగ రాష్ట్ర అధ్యక్షులు బలగ మల్లేశ్వరరావు , రాష్ట్ర ప్రధానకార్యదర్శి కలిశెట్టి అచ్చంనాయుడు , తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు నారాయణస్వామి , పెద్దకాపు విరంతా తూర్పుకాపు జాతి అభ్యుదయం కోసం మాట్లాడారు. జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తూర్పుకాపులకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. తూర్పుకాపులు వారి యొక్క సమస్యల పరిష్కారానికై. ఐక్యంగా ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు, ఈ కార్యక్రమంలో తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మామిడి విస్సు , తూర్పుగోదావరి జిల్లా నాయకులు శ్రీ బావనీ, చిన్నారావు, జగ్గంపేట, తూర్పుకపు సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరు అయినారు.

కోడి పందాలకు సిద్ధం

రావులపాలెం, మేజర్ న్యూస్ : సంక్రాంతి పేరు చెబితే గుర్తుకు వచ్చేది కోడిపందాలు. ఇవి ఆచార సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా పూర్వం నుండి పందాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇప్పుడు ఆనవాయితీ పోయి ఆచారం కాస్త జూదంగా తయారయ్యి కోట్ల రూపాయిలు చేతులు మారే విధంగా తయారయ్యాయి. ఈ పందాల్లో సినిమా థియేటర్‌లలో క్లాస్‌ల మాదిరిగా చిన్న, మధ్య, భారీ అనే రీతిలో పందాలు నిర్వహించడం, ఆ పందాలు నిర్వహించుకోవడానికి బారికేడ్లు ఏర్పాటు, స్టేడియం ల తయారు చేయడం కూడా పూర్తి చేసారు. ఐతే పందాలు నిర్వహణ ఇక్కడ నాయకులు ఎవరో ఒకరికి ఇవ్వడం అతడు ఆ నాయకులకు ఇంత అని ముట్టజెప్పడం, అలాగే నిర్వాహకుడు డిపార్ట్మెంట్‌లకు డబ్బుతోపాటు కోసాలు ఇవ్వడం అన్ని అతని చూసుకోవడం జరుగుతుంది. ఇలా పందాలు నిర్వహణలో పందానికి పెట్టిన డబ్బులో ఇరవై శాతంగా నిర్వాహకులు తీసుకోవడం జరుగుతుంది. అలాగే పందాలు నిర్వహించే ప్రాంతంలో బెల్ట్ షాప్‌లు, స్నాక్స్ స్టాల్‌లు రోజుకింత అని చెల్లించాలి నిర్వాహకులకు. అన్నిటికన్నా ముఖ్యమైనది గుండాట, అతి లాభమైన అట. ఇది ఒక్కొక్క బరిలో కనీసం మూడు లక్షలు నుండి ఆపై ఎంతైనా ఇచ్చి బోర్డు ఆడుకోవడానికి ముందుగానే ఒప్పదం చేసుకుని, అవి అడ్వాన్స్‌ల రూపంలో వసులు చేసి నాయకులకు, డిపార్ట్మెంట్‌లకు ముందుగానే ముట్టజెప్పి, మౌఖిక ఆదేశాలు తెచ్చుకోవడం కూడా జరిగిపోయిన తరువాత వారు ఎంచుకున్న స్థలంలో ఏర్పాట్లు ముమ్మరం చేసుకుంటారు. ఆ ఏర్పాట్లే ఈ ఏర్పాట్లు అని తెలుస్తుంది. ఈ పందాలు ఎంత మంది జీవితాలతో ఆడుకుంటాయో కాలమే నిర్ణయిస్తుంది. రావులపాలెంలో సిఆర్‌సి రోడ్డులో, రావులపాడు కాటా పుంత రోడ్, పురిటివారి చెరువు దగ్గర, మల్లాయి దొడ్డి జంక్షన్ వద్ద, పొడగట్లపల్లిలో భారీ బరులు సిద్ధం చేసారు. జూదాల నిర్వహణ నిషిద్ధం, కఠిన చర్యలు తప్పవు అంటున్న పోలీస్‌లు, వేసి తీరుతాము అని నిర్వాహకులు మాట. చూద్దాం ఏం జరుగుతుందో.

కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహించకుండా మైక్ ద్వారా ప్రచారం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు సూచనల మేరకు పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గుండాట, కోడిపందాలు నిర్వహించకుండా గ్రామాలలో పెద్దాపురం ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో పెద్దాపురం పోలీసులు మైక్‌ద్వారా ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, గుండాట, కోడిపందాలు నిర్వహించకూడదని, ప్రజలకు అవగాహన కల్పించారు. కోడిపందాలు నిర్వహించే ప్రాంతాలను గుర్తించి వాటిని ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో నిర్విర్యం చేశారు. ఎస్సై వి.మౌనిక తెలుపుతూ సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడల పట్ల యువత ఆశక్తి పెంపొందించుకోవాలని, అలాగే పండుగ పురస్కరించుకుని ఇళ్ళు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, తద్వారా ఆయా ప్రాంతాలలో పోలీస్ గస్తీ నిర్వహించడం జరుగుతుందని, ఎస్సై వి.మౌనిక తెలిపారు.

కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కోడి పందాలకు సిద్ధం చేస్తున్న బరులను ధ్వంసం చేస్తున్న జగ్గంపేట సర్కిల్ పోలీసులు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : సోమవారం నుండి ప్రారంభం కానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరిగే కోడిపందాలకు ఏర్పాటు చేయుచున్న కోడి పందాల బరులను ధ్వంసం చేసి, బరులు వేసే వారిని, పాత నేరస్తులను బైండోవర్ చేస్తున్న జగ్గంపేట సర్కిల్ పోలీసులు "ఇప్పటివరకు 287 మందిని బైండోవర్ చేసిన సర్కిల్ పోలీసులు జగ్గంపేట 77, కిర్లంపూడి 110 ,గండేపల్లి పిఎస్ 100, మందిని పాత నేరస్తులను మరియు అనుమానితులను బైండ్ ఓవర్ చేయడం జరిగింది.

పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీ హరిరాజు ఆధ్వర్యంలో, జగ్గంపేట, గండేపల్లి కిర్లంపూడి పోలీస్ స్టేషన్ల పరిధిలోనిలిలి కోడిపందాలు బరులను ధ్వంసం చేయించడం జరిగింది. గతంలో కోడి పందాలు నిర్వహించిన వారికి నోటీసులు అందచేస్తున్న పోలీస్, రెవిన్యూ అధికారులు.కోడి కత్తుల తయారీ, విక్రేతలను, కోడి కత్తులు కట్టే వారిని పోలీసులు బైండోవర్ చేశారు.

గౌరవ హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేశారు. అనుమానిత ప్రదేశాలలో, అవసరమైన చోట డ్రోనులు సిద్ధం చేసుకున్న జగ్గంపేట సర్కిల్ పోలీసులు ఎవరైనా జూద క్రియలు ఏర్పాటు పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

బాలభోగం సమర్పించిన ముక్కామల శివ గాయత్రి సేవా సమాఖ్య

– సంక్రాంతి వేడుకలలో ఇది ఒక భాగం

పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల గ్రామంలో శ్రీ కేశవ స్వామి ఆలయంలో జనవరి 12వ తేదీ ఆదివారం శ్రీ శివ గాయత్రి సేవా సమాఖ్య బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా స్వామివారికి బాల భోగం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు డాక్టర్ పీసపాటి రుక్మిని నాదశాస్త్రి, కొంపెల్ల పట్టాభిరామం, తుట్టకుంట అచ్యుతరామయ్య, పీసపాటి సుబ్రహ్మణ్యం, బులుసు కామేశ్వరరావు, పెరవలి ధనుంజయ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిరంలో సామూహిక గొబ్బిళ్ళ పూజ

రావులపాలెం, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి మందిరము నందు భోగి పండుగను పురస్కరించుకొని, 80 చిన్నారులతో సామూహిక గొబ్బిళ్ళు పూజ, 50 మందికి చంటి పిల్లలకు భోగిపళ్ళు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. స్థానిక టీటీడీ వేద పండితులు బ్రహ్మశ్రీ పెడసనగంటి సీతారామ శర్మ అవధాని బ్రహ్మత్వమున ముందుగా షోడశ ఉపచారములతో వినాయక పూజ, ఆ తర్వాత గొబ్బి మహాలక్ష్మికి షోడశ ఉపచారములతో అష్టోత్తర శతనామాలతో నీరాజన మంత్రపుష్పాలతో పూజ జరిగినది. ఆ తర్వాత గొబ్బెమ్మల చుట్టూ, సంప్రదాయ పాటలతో పిల్లలు నృత్యం చేసినారు. అనంతరం సుమారు 50 మంది చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోసినారు. చివరగా వేదపండితులతో వేద ఆశీర్వచనము, మంగళహారతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు 100మంది తల్లిదండ్రులు, 30 మంది సంస్థ సభ్యులు పాల్గొన్నారు. అందరికీ కమలాపండ్లు, పాప్కార్న్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, బాదం పాలు ప్రసాదంగా అందించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ గోరింటాకు పెట్టించడమైనది.

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సాహితీవేత్త గౌరీ నాయుడు

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, కొణిదెల పవన్ కల్యాణ్ ను యువ సాహితీవేత, రచయిత, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడు పిఠాపురం పట్టణంలో నిర్వహించిన పల్లె పండుగ–పంచాయతీ వారోత్సవాల సభలో ప్రత్యేకంగా కలిశారు. పిఠాపురం మహారాజు ముద్రించిన సూర్యారాయాంధ్ర నిఘంటువును ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మంచి సంకల్పంతో ఆ నిఘంటువును తన సొంత డబ్బులతో తిరిగి పునర్ముద్రించడానికి పవన్ కల్యాణ్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అధునాతన సౌకర్యాలతో విద్యార్థులు, పుస్తక ప్రేమికులు చదువుకోవడానికి ఒక నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఇదే సభలో గౌరీ నాయుడు వినతిపత్రం అందిం చారు. రెండు పేజీలలో రాసిన వినతి పత్రాన్ని క్షుణ్ణంగా చదివారు.

24 గంటలు గడవకముందే విజయవాడ పుస్తక మహోత్సవాల ప్రాంగ ణంలో 10 లక్షల రూపాయలు విలువ చేసే పుస్తకాలను విద్యార్థుల కోసం తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో యువతరానికి పుస్తక పఠన అలవాటు పెంపొందించేలా నూతన గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించడం పట్ల గౌరీ నాయుడు ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరీ నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అంటే మాటల మనిషి కాదు సంకల్ప దీక్షతో చేసి చూపిస్తారని మరోసారి నిరూపితమైందని అన్నారు. ఈ సందర్భంగా కళాకేళీ ప్రచురణ విభాగం తరపున 1976లో పవన్ కల్యాణ్‌కి అత్యంత ఇష్టమైన అభిమాన రచయిత గుంటూరు శేషేంద్ర శర్మ రచనలపై పిఠాపురంలో ముద్రింపబడిన ఆరుదైన శేషేంద్రజాలం గ్రంథాన్ని గౌరీ నాయుడు పవన్ కల్యాణ్‌కి బహుకరించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ అభ్యుదయ సాహితీవేత, ఆవంత్స సోమ సుందర్ స్మారక కేంద్రం ఏర్పాటుకు పవన్ కల్యాణ్ సముఖత వ్యక్తం చేశారు. కవులు, రచయితలు గొప్పతనాన్ని ప్రజలందరికీ తెలియజేసేలా సాహితీ యాత్రలు నిర్వహించేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన పట్ల యువ సాహితీవేత్తగా గౌరీ నాయుడు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రంథాలయ ఏర్పాటుపైపవన్ కల్యాణ్ ప్రకటన పట్ల గ్రంథాలయ పాఠకులు, పుస్తక ప్రియులు, విద్యార్థులు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు, కవులు కళాకారులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

యువత క్రీడల్లో రాణించాలి

– బిజెపి నాయకులు చిన్నయ్య దొర

సామర్లకోట, మేజర్ న్యూస్ : యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించాలని బిజెపి నాయకులు గొరకపూడి చిన్నయ్య దొర పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని సామర్లకోట సత్యనారాయణపురంలో ఎస్.ఎన్.పి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు చిన్నయ్య దొర హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత జూద క్రీడల ఆసక్తి కలిగి వుండకుండా సాంప్రదాయ క్రీడలను నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి వుండాలని తెలిపారు. ఉదయం నుంచి హోరా హోరీగా క్రికెట్ పోటీలు జరగగా, శివ సికర్స్ టీమ్ విన్నరగా నిలవగా, ఎస్.ఎన్.పీ ఇండియన్ టీమ్ రన్నర్ గా నిలిచింది. విజేతలకు ముఖ్య అతిథి చిన్నయ్య దొర బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం 23వ వార్డు కౌన్సిలర్ సేపేని సురేష్, టిడిపి నాయకులు పడాల వీరబాబు, బిజెపి నాయకులు పుప్పాల గోవింద్, తదితర సత్యనారాయణ పురం క్రీడాకారులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందని యువత ఆదర్శంగా తీసుకోవాలి

పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్. యం. మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ 'ఉక్కు కండలు. ఇనుప నరాలు. వజ్ర సంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్తి అని ప్రబోధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. భారత యువత ఈయ నను ఆదర్శంగా తీసుకుని భారత దేశ అభివృద్ధికి పాటుపడాలి." యువతరం శివమెత్తితే. నవతరం గళమెత్తితే. లోకమే మారి పోదా. చీకటే మాసి పోదా అనే నానుడి మన వివేకానందుడికి వర్తిస్తాయని చెప్పారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పెన్స్ పంపిణీ చేయడమైనది.

నరసింహారావుపాలెంలో టీడీపీ సభ్యత్వానికి 200 మంది రాజీనామా

చాట్రాయి, మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా చాట్రాయి మండలం నరసింహా రావుపాలెంలో తెలుగు దేశం పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. మంత్రి కొలుసు పార్థసారధి ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి మండలంలో అనూహ్యంగాఈసంఘటన జరిగింది. గత 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన నాయకులకే పెద్దపీట వేస్తున్నా రంటూ గ్రామ అధ్యక్షులు అందే కృష్ణ నేతృత్వంలో 200 మంది కార్యకర్తలు టీడీపీకి రాజీనామా చేశారు. పార్టీ అధికారంలో లేకపోయినా గ్రామస్థాయిలో సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీని బ్రతికించామని, అంటూగ్రామ పార్టీ ప్రెసిడెంట్ అందే కృష్ణ పార్టీ సభ్యత్వా నికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన వీడియో పార్టీలో కలకలం రేపింది. పార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారికి రుణాలు, ఇళ్లు ఇస్తున్నారని ఆవేదనతో ముకుమ్మడిగారాజీనామా చేస్తున్నామని ప్రకటించారు.

వివేకానందుని బోధనలు అజరామరం, స్ఫూర్తిదాయకం

నూజివీడు, మేజర్‌న్యూస్ : స్వామి వివేకానందుని జయంతి వేడుకలు బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో ఆదివారం నూజివీడులో ఘనంగా జరిగాయి. స్థానిక బాపునగర్ లోని రామకృష్ణ సేవా సమితి ఆవరణలో గల స్వామి వివేకానందుని విగ్రహానికి నాగరాణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బోను అప్పారావు మాట్లాడుతూ వివేకానందుని భోదనలు భవితరాలకు స్ఫూర్తిదాయకమని ఆయన ప్రవచనాలు అజరామరమని కొనియాడారు. సమితి ప్రతినిధి భాస్కర్ జీ మాట్లాడుతూ వివేకానందునిబోధనలోనిదేశభక్తి, మానవతవిలువలను వివరించారు. పార్టీ శ్రేణులు వివేకానందుని విగ్రహానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించించిఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఎం. రాజ శేఖర్ , మాటూరి ప్రసాద్ , మాగంటి వాసు మాస్టారు, కంచర్ల కృష్ణ,రెడ్డి మురళీమోహనరావు,రాయపాటి విజయ లీలా జ్యోతి, దద్దనాల రవికిషోర్ ,అంబటి మల్లేశ్వరరావు ,సి.హెచ్. సంజయ్, అచ్యుతరామయ్య ,రాజేంద్రప్రసాద్ ,దోసపాటి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

4 నుండి గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి మహోత్సవాలు

పెదవేగి, మేజర్‌న్యూస్ : భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల విశ్వాసాలు గైకొన్న గాలాయ గూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి మహోత్సవాల 2025 గోడ పత్రికను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రతిఏటా శ్రీఅచ్చమ్మపేరంటాలతల్లి మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయ మని, కూటమి ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి, కార్యక్రమ నిర్వహణకు అవసరమైన పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మం డల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావూ, ఉపాధ్యక్షులు మద్దాల దయానంద రాజు ,గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దోరేపల్లి రమేష్, బూత్ కన్వీనర్ శ్రీకాకొల్లు నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మంచెం గోపాలకృష్ణ సేవలు చిరస్మరణీయం

భీమడోలు, మేజర్‌న్యూస్ : భీమడోలు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 27 సంవత్సరాల పాటు ఏకధాటిగా సేవలు అందించిన మంచెం గోపాలకృష్ణ అభినందనీయులని, పాలకులకు ఆదర్శ ప్రాయులని పలువురు వక్తలు పేర్కొన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయన అందించిన సేవలకు గుర్తిం పుగా ఆయన అభిమానులు, సహచరులు ఆయన విగ్రహాన్ని భీమడోలు గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు.

ఛలో ఫిబ్రవరి 9న రంపచోడవరం రేలా పండుగ

– పండుగలు, ఆదివాసి హక్కులు పరిరక్షణ కోసమే రంపచోడవరం సాంస్కృతిక సమ్మేళనం

– ఆదివాసి సంక్షేమ పరిషత్

చింతూరు, మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ చింతూరు మండలంలో కల్లేరు పంచాయితీ కల్లే రు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అసంఘం అధ్యక్షులు సోడి ప్రసాదు ఫిబ్రవరి నెలలో 9 జరిగే సంస్కృతి రేలా పండగ విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించారు. రంపచోడవరం డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో అడ్డతీగల, దేవిపట్నం, వై.రామవరం, మారేడుమిల్లి, రంపచోడవరం, గంగవరం, రాజవొమ్మంగి యందు అన్ని తెగల భాషా సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు, భూదేవి, గంగలమ్మ, మామిడి, పప్పుల, పచ్చ పండగలు పరిరక్షించేటందుకే రంపచోడవరంలో ఒకరోజు సంస్కృతిక సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. భావితరాల విద్య వైద్య ఉద్యోగ ఉపాధి కొరకు భవిష్యత్తు కొరకు ఐదవ షెడ్యూల్లోని హక్కులను పరిరక్షించెందుకు అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోనూ గ్రామ పెద్దలు పూజలకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అందరు గ్రామ పెద్దలు పూజలు, ఉద్యోగస్తులు, మేధావులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు ఆదివాసి గ్రామాలను బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బంధం రాజు, కుంజ రాజు సోడి నాగరాజు, సవలం రాజు,సోడే రామకృష్ణ, కుంజ సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దళిత కాలనీలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

– పవన్ కళ్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

– పివి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా పిఠాపురం బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పిఠాపురంలోని రథాలపేట, అగ్రహారం మరియు ఇందిరా నగర్ ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి ఎక్కువగా ఉన్నట్లు, వాడుతున్నట్లు దానిని అరికట్టాలని జిల్లా ఎస్.పి చెప్పడం జరిగినదని, పిఠాపురంలో ఆయన పేర్కొన్న మూడు ప్రాంతాలు దళిత వాడలు కావడం గమనార్హమన్నారు. అంటే ఇక్కడ దళితులే దోషులు అన్నట్టుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని, ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పి.వి.రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆయన పిఠాపురంలో మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న మీరు చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నాయని, కాబట్టి మీరు చేసిన వ్యాఖ్యలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ అధ్యక్షులు వేళంగి వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దడాల నూకరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల రాంజీ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు, ఈరుగుల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కానూరులో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు ప్రారంభం

– గత రెండు సంవత్సరాలుగా ఉమ్మడిగా జరుపుకుంటున్న సంక్రాంతి వేడుకలు

పెరవలి, మేజర్ న్యూస్ : భోగి మంటలతో మొదలయ్యే ఈ సంక్రాంతి పండుగ చెడును దహించే భోగి మంటలు, భోగాలను అందించే భోగి పండ్లు, ఘుమఘుమలాడే పిండి వంటలు,కీర్తనలు పాడే హరిదాసులు, సంక్రాంతి సందళ్లు, భోగభాగ్యాలతో తులతూగుతూ ఉండాలని సంక్రాంతి పండుగ నాడు అంబరాన్ని అంటే సంబరాలతో నింగి నుంచి నేలకు దిగివచ్చే హరివిల్లులతో మన ముంగిట్లో మెరిసే రంగవల్లులతో,పంచెకట్టులు, పందెంకోళ్లు, హరిదాసులు, దూడూ బసవన్నల కోలాహలాలతో తెలుగు సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ కనుమ నాడు ఏడాది పొడవునా తమ కష్టంలోపాలుపంచుకునే పశువులను, రైతన్నలను పూజిస్తూ కన్నుల పండుగగా జరుపుకుంటూ ప్రజలందరూసుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగనుజరుపుకుంటారు. అయితే ఇటీవల కాలంలో ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోవడంతో సంక్రాంతి పండుగశోభ తగ్గిందనే చెప్పాలి అందుకు ప్రత్యామ్నాయంగా కానూరు తూము వారి మండువా వద్ద నివసించే జజ్జవరపు, వాకలపూడి, అనపర్తి, తూము, మట్టపర్తి, వట్టికూటి, సలాది వారి కుటుంబాలు అందరూ కలిసి ఉమ్మడిగా ఈ సంక్రాంతి పండుగ వేడుకను మూడు రోజుల పాటుజరుపుకుంటున్నారు. జనవరి 12 వ తేదీ ఆదివారం ప్రారంభమయ్యే ఈ సంక్రాంతి వేడుకలు భోగి మంటలు వద్ద ఆటపాటలు సంక్రాంతి ముగ్గుల పోటీలు బొమ్మల కొలువులు పిల్లల ఆటపాటలు మహిళల రంగవల్లులు మ్యూజికల్ చైర్స్ డాన్స్ పోటీలు దాండియాలతో సందడి సందడిగా జరుగుతోంది. ఉమ్మడి కుటుంబాలే కనిపించని ఈ రోజుల్లో ఇన్ని కుటుంబాలు ఏకమై సంక్రాంతి పండుగ జరుపుకోవడం చాలా ఆనందాన్ని ఇస్తుందని జూధాలకువ్యతిరేకంగా సాంప్రదాయ పండుగలను ఇలా జరుపుకోవడం చాలా బాగుంటుంది అని ఈ వేడుకలలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జజ్జవరపువెంకటేశ్వరరావు, వాకలపూడి సూర్యారావు లను వేడుకల్లోపాల్గొంటున్న ప్రతి ఒక్కరూ అభినందించారు.

మురికికూపంలో అన్న క్యాంటీన్‌పై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణంలో ఉన్న ఏకైక అన్న క్యాంటీన్ వద్ద మురుగు నీరు పోవడానికి డ్రైనేజీ వ్యవస్థ లేక దుర్గంధం వెదజల్లుతుందని మురికి కూపంలో అన్నా క్యాంటీన్ అనే వార్త ఈ నెల 11వ తేదీ శనివారం సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. దీనిపై మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీవిద్య వెంటనే శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్ వద్ద మురికి నీరు ప్రవహిస్తున్న ప్రాంతం వద్ద మురుగునీరు పోవడానికి తాత్కాలికంగా గోతులు తీయగా ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లి అన్న క్యాంటీన్ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. ఇక్కడ డ్రైనేజీ లేని కారణంగా మురికి నీరు అన్న క్యాంటీన్ వద్ద నిల్వ ఉండిపోతుంది అన్న క్యాంటీన్ వద్ద ప్రతిరోజు 700 మంది వరకు టిఫిన్లు భోజనాలు చేస్తుండగా అక్కడి నుంచి వెళ్లే మురికి నీరు పోవడానికి డ్రైనేజీ లేదు అన్న క్యాంటీన్ ఏర్పాటు సమయంలో మురికి నీరు పోవడానికి తాత్కాలికంగా కొద్దిపాటిగా కాలువ తీసి మురుగునీరు వెళ్లేలా చేశారు ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా మురికినీరు అట్లాగే ఉండిపోవడంతో సూర్య దినపత్రికలో వార్త ప్రచురితమైన ది దాంతో మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య డ్రైనేజీ నిర్మించి వరకు ఎటువంటి దుర్వాసన కూడా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టినట్టు తెలిపారు దాంతో అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలు కార్మికులు రోజువారి కూలీలు మున్సిపల్ కమిషనర్ స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయికం : నిట్‌లో జయంతి వేడుకలు

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయికమైనవని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కె.హిమబిందు సూచించారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద జాతీయ యువజన దినోత్సవాన్ని ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానంద అని ప్రశంసించారు. దేశ ఔనత్యాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. వివేకానందుని బోధనలు, సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని,ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. పేదవాని సేవే భగవంతుని సేవ అని చాటి చెప్పిన యుగకర్త వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు

టి.నర్సాపురం, మేజర్‌న్యూస్ : కోడి పందాలు పేకాటలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టి.నర్సాపురం ఎస్సై జయబాబు హెచ్చరిం చారు. ఆదివారం ఆయన విలేక రులతో మాట్లాడారు. ఈ సంవ త్సరం సంక్రాంతికి 60కి పైగా బైండోవర్ కేసులు పెట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కోడిపందాలు, జూదాలు నిర్వహించే వారిని స్టేషన్‌కు పిలిచి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కోడిపందాల నిషేధ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా కోడిపందాలు నిర్వహించే తోటలను పరిశీలించి యజమానులకు హెచ్చరిక చేసినట్లు తెలిపారు. కోడిపందాల బరులను ధ్వంసం చేస్తున్నట్లు ఎస్సై జయబాబు వివరించారు. సంక్రాంతి సమయ ంలో సాంప్రదాయమైన క్రీడలు ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్ ఐ పిలుపునిచ్చారు.

వివేకానందుని జీవితం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

పెదవేగి, మేజర్ న్యూస్: వివేకానం దుని జీవితం తరతరాలకు స్ఫూర్తిదా యకంగా నిలుస్తుందని విశ్వహిందూ పరిషత్ నాయకుడు రామనపూడి శివ అన్నారు. వివేకానందుని జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పెదవేగి మండలం విజయరాయిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామనపూడి శివ మాట్లాడుతూ వివేకానందుడు జీవితం ఒక గొప్ప గ్రందమన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే జీవితం ఉజ్వలంగా ఉంటుందని, ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు వేదాంతం విష్ణుప్రసాద్ ,నర్రా రాంబాబు, అమరవాణి, పీబీ,శ్రీనివాస్, టీడీపీ నాయకులు రావిపాటి పిచ్చియ్యచౌదరి, మంచినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు చురుగ్గా ఏర్పాట్లు : మాజీ ఎమ్మెల్యే జానకిరామ్

నర్సాపురం, మేజర్ న్యూస్: శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 18 వరకు జాతీయస్థాయి మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ తెలిపారు. 39 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు, సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పంజాబ్, ఒరిస్సా,, తెలంగాణ, జమ్మూ కాశ్మీర్, తదితర రాష్ట్రాల నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. పోటీల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నట్లు సోమవారం సాయంత్రానికి పూర్తి అవుతాయని జానకి రామ్ తెలిపారు.

నేడు వేముల దీవిలో అఖండ అన్న సమారాధన : రమేష్ నాయుడు

నర్సాపురంరూరల్, మేజర్‌న్యూస్: భోగి పండుగను పురస్కరి ంచుకొని మండలంలోని వేములదీ వి పంచాయతీ కాపుల కొడపలో వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో అఖండ అన్న సమారాధన సోమవారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు, అన్న సమారాధన నిర్వాహకులు ఉంగరాల రమేష్ నాయుడు తెలిపారు. రమేష్ నాయుడు కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్న ఆయన తెలిపారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి సుమారు 5వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందిఅన్న సమారాధనలో పాల్గొనవలసిందిగా రమేష్ నాయుడు కోరారు. ఉంగరాల వెంకటేశ్వరరావు, చిన సత్యనారాయణ,